జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 19 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

# పూసుకుంటలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి : ఐటీడీఏ పీవో రాహుల్



2లో...



# యథేచ్ఛగా... రేషన్ బియ్యం దందా..!

కొద్దిమంది బడాబాబులు అండదండలు

మూడు పువ్వులు ఆరు కాయలుగా రేషన్ బియ్యం దందా

పిడియాక్ట్ కు అవకాశం ఉన్న దృష్టి సారించని అధికారులు

*అశ్వాపురం,డిసెంబర్ 18, ప్రజాజ్యోతి*

అశ్వాపురంమండలపరిధిలోవిచ్చలవిడిగా రేషన్ బియ్యం దందా ఆరోపణలు చేసిన పట్టించుకునే అధికారులు లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. మండలంలో కొన్నిచోట్ల రేషన్ బియ్యం నిలువ ఉంచి మినీ వ్యాన్ ద్వారా బొలెరోల ద్వారా ఆటోల ద్వారా రేషన్‌బియ్యంతరలించిలక్షలుగడుస్తున్నారని సమాచారం. ప్రజల దగ్గర నుంచి కిలోల చొప్పున కొనుగోలు చేసి బయట ప్రాంతాలకు క్వింటాలు చొప్పున వికరిస్తున్నారని సమాచారం. అడ్డుకోవాల్సిన అధికారులు అప్పటికప్పుడు కేసు నమోదు లోతుగా దర్యాప్తు చేయట్లేదని ఆరోపణలు వెలువడుతున్నాయి. రేషన్ బియ్యం సేకరణలో కొంతమంది మూటలుగా ఏర్పడి పట్టణ, పల్లెల ప్రాంతంలో రేషన్ బియ్యం సేకరించి మహారాష్ట్ర కి తరలిస్తూసొమ్ముచేసుకుంటున్నారని సమాచారం . సేకరించిన బియ్యాన్ని కిలోకికమిషన్‌పదిరూపాయలు మిగులుతుండడంతో ప్రతి ఒక్కరు దీన్ని వృత్తిగా మలుచుకోవడం. నిత్యం రవాణా జరుగుతూ ఉన్న ఎప్పుడో ఒకసారి పట్టు పడడం గమనార్హం. ప్రభుత్వంసరఫరా చేసే బియ్యాన్ని తినేందుకు చాలా మంది ఇష్టపడడం లేదు. వీటిని వదిలి మార్కెట్లో సన్నబియ్యం కొనుకుంటున్నారు. ఇంట్లో దొడ్డి బియ్యం తినడం

మిగతా 2లో...

# బాబోయ్... దొంగలు..!

గూడెంలో వాహన దొంగల హల్చల్

కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో 50 కి పైగా కేసులు నమోదు

బండ్లు పోతున్నాయి గాని దొరకట్లేదు అంటూ వాహనదారుల ఆగ్రహం

దొంగ బండ్లు పట్టుకోవడంలో పోలీసులు విఫలం




2లో...

# రౌడీ షీటర్ హల్ చల్

## యువకుడు ఇంటి పై మారణాయుధాలతో దాడి

*లక్ష్మీదేవిపల్లి డిసెంబర్ 18 ప్రజాజ్యోతి*

గూడెంలో రోజురోజుకి రౌడీషీటర్ల అరాచకాలు పెరిగిపోతున్నాయి. రాజకీయనాయకులుఅండదండలుకొంతమందిపోలీసులసహకారంతోనేరౌడీ షీటర్లు రెచ్చిపోతున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. ఎందుకు తగ్గట్టుగానే కొత్తగూడెం హనుమాన్ బస్తికి చెందిన.చిన్న అనే రౌడీషీటర్ స్థానికంగా ఉన్న యువకుడి ఇంటికి వెళ్లి మారణాయుధాలతో బెదిరించి ఏ పోలీసోడికి చెప్పుకుంటావో చెప్పుకో నన్నెవరూ ఏం చేయలేరని బెదిరింపులకు పాల్పడడంతో ఆ కుటుంబం భయభ్రాంతులకు గురైంది. ఇందుకు సంబంధించి త్రీ టౌన్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా. కొత్తగూడెం పట్టణ పరిధి హనుమాన్బస్తీకి చెందిన రౌడిషిటర్ చిన్న మరో ఏడుగురుతో కలిసి హనుమాన్బస్తీ ప్రధాన రోడ్డు మెడ్లెస్ మెడికల్ షాపు పక్కన రాత్రి 7 గంటల నుంచి మద్యం బాటిళ్లు పెట్టుకొని బహిరంగంగా మద్యం సేవిస్తారు. అయితే అటువైపుగా వెళ్లిన వారిని కూడా బెదిరింపులకు పాల్పడుతూ. మద్యం తాగుతున్నమని పోలీసులకు ఫోన్ చేసి చెప్పండి. తానకు ఏమి

మిగతా 2లో...

# మా మార్గం మారేదెప్పుడు... తిప్పలు తప్పేదెప్పుడు

ఎమ్మెల్యే దృష్టి సారించాలి

మూడు గ్రామాల రైతులు వేడుకోలు

*ఆళ్ళపల్లి.డిసెంబర్18ప్రజాజ్యోతి*

మండల పరిధిలోని తునికిబండల, రామాంజిగూడెం, రాయిలంక గ్రామాలకు చెందిన సుమారు 400 మంది రైతులు వ్యవసాయ పనులకు వెళ్లే దారి సాఫీగాలేదనిఆమూడుగ్రామాలదొర, పటేళ్లు వరుసగా గొగ్గెల వెంకటయ్య, పూనెం కృష్ణ, గొగ్గెల కనకరాజు, పూనెం కృష్ణ, గొగ్గెల కృష్ణ, తాటి కృష్ణమూర్తి వాపోతున్నార.ఈ మేరకు మూడు గ్రామాల రైతులు బుధవారం వ్యవసాయ పనులు మానుకుని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆ మార్గంపై బైఠాయించారు. ఈ సందర్భంగా దొర, పటేళ్లు మాట్లాడుతూ.. రామాంజిగూడెంనుంచిగుండాల మండలంలోని సజ్జలబోడు గ్రామానికి వెళ్లడానికి 8 కిలో మీటర్ల సమీప మార్గమని అన్నారు. అదేవిధంగా మూడు గ్రామాల

మిగతా 2లో...



## యదేచ్ఛగా రేషన్ బియ్యం దందా

(మొదటి పేజీ తరువాయి...)

లేదని మరి కొంతమంది కిలో బియ్యాన్ని 10 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. మరికొన్నిచోట్ల ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు తరచుగా దాడులు చేసిన ఈ అక్రమ రవాణా ఆగడం లేదు. కొంతమంది రేషన్ ఇచ్చే డీలర్ వద్ద నుంచి బియ్యాన్ని సేకరిస్తున్నారని. డీలర్లు బియ్యం ఇస్తున్న సమయంలో దళారులు లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని విక్రయిస్తున్నారని కొంతమంది రేషన్ డీలర్లు కూడా దళారులతో చేతులు కలిపి ఈ వ్యవహారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. డీలర్లు బయటపడకుండా ఉండడం కోసం దళారుల చేత బియ్యానికి కొనుగోలు చేయించి వచ్చిన ఆదాయంలో సమంగా పంచుకుంటున్నారని బహిటంగా ఆరోపణలు ఉన్నాయి. తూతూ మంత్రంగా దర్యాప్తు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ యొక్క అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తారని కోరుకుంటున్న మండల ప్రజలు.

## మా మార్గం మారేది ఎప్పుడు తిప్పలు తప్పేదెప్పుడు



(మొదటి పేజీ తరువాయి...)

రైతులు వ్యవసాయ పనులకు ఈ మార్గం గుండానే వెళ్తారని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఆ మార్గంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, మిల్లర్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లడంతో పాటు గత ఏడాది భారీ వర్షాలకు ఆ రోడ్డంతా కోతకు గురై, గుంతలు పడ్డాయన్నారు. దీనికి తోడు కొందరు రైతులు చేనులో నిలిచిన నీళ్లను ఆ రోడ్డుకు మళ్ళించడం చేస్తున్నారని తెలియజేశారు. దాంతో రోడ్డు మరింత బురదమయం అవుతుందన్నారు. రైతులు ప్రస్తుత సీజన్లో రైతులు మొక్కజొన్న పంట కోతకు మిల్లర్లు తీసుకెళ్తున్న క్రమంలో, మొక్కజొన్న పంటను బస్తాల్లో నింపి ట్రాక్టర్లలో తీసుకొస్తున్న క్రమంలో గుంతలు పడిన ఆ మార్గంలో బోల్తా పడ్డాయన్నారు. దాంతో రైతులు వ్యయప్రయాసలకు గురయ్యారని చెప్పారు. అదృష్టవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎటువంటి ప్రాణహాని కలగలేదని తెలిపారు. ప్రతి ఏడాది వ్యవసాయ పనులకు వెళ్లి, వచ్చే క్రమంలో రైతులు ఆ దారిలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇకనైనా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని మూడు గ్రామాల రైతులు వ్యవసాయ పనులకు, సజ్జలబోడు గ్రామానికి వెళ్ళే పాత దారికి సుమారు 8 కిలో మీటర్ల మేర గ్రావెల్ రోడ్డు పోయాలని ముక్త కంఠంతో కోరుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం నిర్మల, ఈసం లక్ష్మి, వాగబోయిన రుక్మిణీ, మొకల శారద, మొకల శేఖర్, పూనెం బొర్రయ్య, ఈసం రామారావు, పూనెం బుచ్చయ్య, గొగ్గెల కాంతారావు, మేకల రాజేష్, సాగబోయిన సమ్మయ్య, పఠాన్ సాధిఖ్, తాటి నీలమయ్య, గొగ్గెల సాంబశివరావు, పూనెం నర్సింహారావు, గొగ్గెల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ హల్ చల్

(మొదటి పేజీ తరువాయి...)

కాదంటూ గట్టిగా అరుస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తాడు. ఈ క్రమంలో పాతగొడువల నేపథ్యంలో అదే ఏరియాలోని నదీమ్ ఇంటి వద్దకు వెళ్లి చంపుతానని బెదిరింపులకు పాల్పడి, బైక్ల హరన్స్, అరుపులతో అక్కడి స్థానికులు భయందోళన చెందుతారు. ఈ తంతగం అంతా కూడా సెల్ఫోన్లో రికార్డు చేసి బాధితుడు అదే రాత్రి జిల్లా ఎస్పీ కు పంపిస్తాడు. ఈ నేపథ్యంలో ఎంక్వరీ చేసిన పోలీసులు రౌడిషీటర్ చిన్నతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పూసుకుంటలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి : ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం, డిసెంబర్ 18 ప్రజాజ్యోతి:**

దమ్మపేట మండలంలోని పూసుకుంట గ్రామంలో నివసించే కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం ఐటీడీఏలోని చాంబర్ లో హార్టికల్చర్, అగ్రికల్చర్, కరెంటు, ఫారెస్టు అధికారులతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గ్రామంలో గిరిజనులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా రోడ్డు సౌకర్యంతో పాటు వ్యవసాయానికి కరెంటు సదుపాయం, ఇతరత్రా మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పర్యటించిన సమయంలో గ్రామస్థులు కోరిన విధంగా రోడ్డు సౌకర్యం, పంటలు పండించేందుకు కరెంటు సౌకర్యం, బోర్లు వేయడానికి ప్రతిపాదించినందున అధికారులు వారంలో ఈ పనులను ప్రారంభించాలన్నారు. నీటివసతికి గ్రామంలో తప్పనిసరిగా బోర్లు వేయించాలని, వ్యవసాయ సాగుకు గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా మోటార్లు అందిస్తామని, కరెంటు సరఫరాకు సబ్సిడీ 70 శాతం ఉన్నందున 30 శాతం ఐటీడీఏ చెల్లించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కరెంటు, బోరు సౌకర్యాలు కల్పించాక పామాయిల్ మొక్కలు, అంతరపంటగా జొన్న, కొండ జొన్నలు, బొబ్బర్లు చేసేలా వ్యవసాయ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందిస్తున్నామన్నారు. అధికారులందరూ సమన్వయంతో మంత్రి ఆదేశాల మేరకు పూసుకుంటలో కొండరెడ్ల గిరిజనుల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్ రాజ్, కరెంటు ఎస్ఈ మహేందర్రెడ్డి, ఏడీ వెంకటరత్నం, జిల్లా ఉద్యానశాఖాధికారి కిషోర్, డీఏవో బాపూరావులు పాల్గొన్నారు.

# బాబోయ్... దొంగలు..!

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 18 ప్రజాజ్యోతి**

రోజురోజుకి వాహన దొంగలు పెరిగిపోతున్నారు. ఇంటి ముందు నిలుచున్న వాహనమైన వీధిలో పార్కు చేసిన వాహనమైన షాపింగ్ మాల్ అయిన సినిమా హాలైన బస్టాండ్ సెంటర్ అయినా రద్దీగా ఉన్న స్థలాల్లో నైనా గంటల తరబడి ఏదైనా వాహనం నిలిచి ఉంటే దొంగల వాటి పై ప్రత్యేక నిఘా వేస్తూ వాహన యజమాని గుర్తించే లోపే ఆ వాహనాన్ని చోరీ చేస్తున్నారు. వాహన దొంగలు ఇటు వాహనదారులకు వాహనాలను ఎత్తుకెళ్తూ బెంబేలెత్తిస్తున్నారు. అదేవిధంగా వాహనాల చోరీకి పాల్పడుతూ పోలీసులకు దొరకకుండా సవాలు విసిరుతున్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్లో కొత్తగూడెం చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి సుజాతనగర్ అన్నపురెడ్డిపల్లి జూలూరుపాడు చంద్రగొండలతో పాటు వివిధ ప్రాంతాల్లో రాత్రి పగలన తేడా లేకుండా వాహనం కనిపించిందా గుట్టు చప్పుడు కాకుండా వాహన చోరీలకు పాల్పడుతున్నారు. వాహనాలను చోరీ చేసేందుకు ఈ జిల్లాతో పాటు ఇతర జిల్లాలు రాష్ట్రాలకు చెందిన దొంగలు సంచరిస్తూ రాత్రి వేళల్లో ఇంటి ముందు నిలిచిఉన్న, వీధుల్లో ఉన్న వాహనాలను చోరీలకు పాల్పడుతూ రాత్రికి రాత్రి జిల్లాలను దాటేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న తొమ్మిది పోలీస్ స్టేషన్లో పరిధిలోదాదాపు 50 కి పైగా ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో బాధితులు ఫిర్యాదులను సైతం చేశారు. ఫిర్యాదు చేసిన నెలలు గడుస్తున్న అటు దొంగల ఆచూకీ ఇటు బండ్ల ఆచూకీ దొరకకపోవడంతో బాధితులు అంటున్నారు. తమ వాహనం పోయిందని పోలీస్ స్టేషన్కు వెళితే నీ వాహనాన్ని నువ్వే ఎక్కడ తాకట్టు పెట్టుకున్నావు లేదా అమ్ముకున్నావు ఫైనాన్స్ కట్టుకోవాల్సి వస్తుందని డ్రామాలాడుతున్నావని వాహనదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ పోలీసులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్టేషన్ కి వెళ్తే వాహనం పోయిన బాధలు పోలీస్ స్టేషన్కు వెళితే వాహనం దొరకకపోగా పోలీసుల తిట్ల దండకం ఎక్కువ అవుతుందని. బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చోరీలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకోవడంలో పాత నేరస్తులపై నిగా పెట్టడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. దొంగల సంచారం ఉందని తెలిసినప్పటికీ పాత నేరస్థులపై నిఘా ఉంచడంలో విఫలం కావడంతోనే దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు స్పందించి ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో చోరీలకు గురైన వాహనాలను కనిపెట్టి బాధితులకు అందజేయాలని వాహనదారులు కోరుతున్నారు.

### కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో చోరీకి గురైన వాహనాలు

కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలో 2 గురయ్యాయి. టూ టౌన్ పరిధిలో మూడు, త్రీ టౌన్ పరిధిలో మూడు, లక్ష్మీదేవి పల్లి పరిధిలో ఐదు, చుంచుపల్లి పరిధిలో నాలుగులతో పాటు జూలూరుపాడు సుజాతనగర్ అన్నపురెడ్డిపల్లి చంద్రు గొండలతో పాటు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం కలిపి 50 కి పైగా చోరీ కేసులు నమోదయ్యాయని సమాచారం.

### దొంగ విఫలయత్నం

కొత్తగూడెం త్రీ టౌన్ పరిధిలో గుర్తు తెలియని కూలి లైన్ లో దొంగ రాత్రి 1.20 ద్విచక్ర వాహనాలను చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యాలు ఆ ప్రాంత ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి.

# బొగ్గు గని కార్మికులకు రక్షణ చర్యలు మెరుగుపరచాలి : లక్ష్మారెడ్డి

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి):**

2 సంవత్సరాల తర్వాత స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సమావేశం ఢిల్లీలో బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి BMS జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్త బొగ్గు గనులలో 80 మంది ఉద్యోగులు విధి నిర్వహణ గని ప్రమాదాలలో మరణించారని, ప్రమాదాలను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు నష్టపరిహారం పెంచాలని, మైనింగ్ సరిహద్దులలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని కోరారు. సిఎంపీఎఫ్ కుంభ కోణాన్ని సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, పెన్షన్ ఫండ్ నష్టాల్లో పోకుండా చర్యలు వెంటనే చేపట్టాలని, మెరుగైన వైద్య సదుపాయం కోసం అన్ని కంపెనీలలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం, నివాసం కొరకు పాత క్వార్టర్స్ బదులు, నూతన నవికరణ క్వార్టర్స్ నిర్మించుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారని తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)**



కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో క్రిస్టియన్ సోదరులు, వర్క్ షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, డాక్టర్ విక్టర్ వందనం తో పాటు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వర్క్ షాప్ యాక్టింగ్ హెచ్.ఓ.డి, బి.శంకర్, హెచ్.ఓ.డి ఐఈడి యోహన్, హెచ్.ఓ డి, ఫైనాన్స్ సుమలత, వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్, ఫిట్ కార్యదర్శులు, ఎండి సత్తార్ పాష, (ఐఎన్టి యుసి) ఎం మధు కృష్ణ (ఏఐటీయూసీ), సుంకర రామచంద్రరావు (బి.ఎం.ఎస్) హాజరయ్యారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఇదే అంకితభావంతో కలిసిమెలిసి అన్ని పండుగలు చేసుకుంటే సంతోషంగా, ఎంతో అహ్లాదకరమైన వాతావరణము సంతరించుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ ఉద్యోగులందరికీ వారు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. అలాగే డాక్టర్ విక్టర్ వందనం ఏసుక్రీస్తు జననం గురించి, వారు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్ సుధాకర్, సంఘవిర ఐమన్స్, డి.సుందర్ రాజు, కరుణాకర్, ప్రభాకర్, శివరాం, రవి కుమార్, వెంకట్రాం, యాకుబుద్దీన్, గిరి, గోపాల్, అశోక్, ఈశ్వరరావు, బాబుద్దీన్, చంద్రశేఖర్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, జయరాజ్, తిరుపతి, అలీబైగ్ యేసురత్నం, జాన్ కెనడి, ఆఫీస్ సూపర్డెంట్ సూర్యప్రభ, పద్మావతి, వాసంతిక, ఉమాస్పందన, సంధ్యారాణి, పుష్పలత, లక్ష్మి, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్ లు, మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

**మూడున్నర లక్షల విలువ గల నూతన వస్త్రాలు, బ్యాగులు, ఆర్థిక సాయం అందజేత**

**క్రీస్తు చూపిన ప్రేమ అందరికీ పంచాలి : మోజెస్ ములక**



*బూర్గంపహాడ్,డిసెంబర్18, (ప్రజా జ్యోతి ):*

హైదరాబాదుకు చెందిన షిలోహు మినిస్ట్రీస్ఆధ్వర్యంలో సారపాకలోగల సీయోను ప్రేయర్ హౌస్ మందిరంలో బుధవారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వర్యంలో ఈవేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా బూర్గంపహాడ్, భద్రాచలం,అశ్వాపురం, కరకగూడెం,పినపాక,ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుక్కునూరు,వేలేరుపాడు, అల్లూరు సీతారామరాజు జిల్లా ఏటపాక,విఆర్ పురం, కూనవరం, రంప చోడవరం, మారేడుమిల్లి మండలాలకు ఒరిస్సా రాష్ట్రంలోని మద్యపాక రాజుపేట ప్రాంతాలకు చెందిన 150 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ. మూడున్నర లక్షల విలువ కలిగిన నూతన వస్త్రాలు, బ్యాగులు,ఆర్థిక సాయం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన ప్రార్ధన కూడికల్లో షిలోహు మిషనరీ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు.అదేవిధంగా జనగామకు చెందిన అగాపే ఇంటర్ ఫెయిత్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ కేఎం జాన్,జయమణి జాన్ లు ఈ ప్రాంత సేవకులకు వస్త్రాలను పంపిణీ చేశారు.హైదరాబాద్ చెందిన బ్రదర్ జోనా బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు.అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.ఈ ప్రార్ధన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి. పెద్దారావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ సైమన్,పాస్టర్ రాజీవ్, మోతుకూరి చరణ్,బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక, బ్రదర్ ప్రవీణ్,బ్రదర్ ఇమ్మానుయేల్ ఆయా మండలాల కో–ఆర్డినే టర్లు డి.పెద్దారావు,యాకోబు, టిఎమ్ కుమార్, పాల్,జోనతాన్,తదితరులు పాల్గొన్నారు.

# అడవిని నరికితే చర్యలు తప్పవు. ఏఫ్. డి. ఓ . కోటేశ్వరరావు

*జూలూరుపాడు, డిసెంబర్18 (ప్రజా జ్యోతి )*

బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు జూలూరుపాడు మండల పరిధిలోని వినోపా నగర్ రాజారావు పేట ప్రాంతాలను పరిశీలించారు. ఖాళీగా ఉన్న అటవీ ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని ప్లాంటేషన్కు గతంలో ఉన్న వన సంరక్షణ సమితి (vss) లకు అప్పజెప్పి సంరక్షణ బాధ్యతల్లో భాగస్వామ్యం చేసే యోచనలో అటవీశాఖ ఉన్నట్లు చెప్పారు అయితే కొందరు పట్టాలు వచ్చిన తర్వాత కూడా ఆశ సరిపోక పట్టాలకు మించి పోడు భూములను ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని కొత్తగా అటవీ ప్రాంతాలను నరికిన ఆక్రమించిన పోలీస్ కేసులతో పాటు అటవీ కేసులను కూడా నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా కోట మైసమ్మ 13వ వార్షికోత్సవం

**పూజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**

*జూలూరుపాడు,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి )*


మండల పరిధిలోని కోట మైసమ్మ ఆలయం యొక్క 13వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది ఉదయం నుండే ఆలయంలో పంచామృత అభిషేకాలతో పాటు హోమం కార్యక్రమం నిర్వహించారు అనంతరం దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు పూజా కార్యక్రమంలో జూలూరుపాడు మాజీ సర్పంచ్ గుండె పిన్ని విజయ వెంకటేశ్వర్లు దంపతులు హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరిపేందుకు ఆలయ కమిటీ సభ్యులు వెంటికల వీరబాబు తాళ్లూరి లక్ష్మయ్య సాయిల రమేష్ కొండెం జోగారావు వెంకటేశ్వర్లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# కోమటిరెడ్డి ని రాజకీయ జీవితం భూస్థాపితం చేస్తాం... టీడీపీ నాయకుల హెచ్చరిక..

*దమ్మపేట,డిసెంబర్ 18(ప్రజాజ్యోతి );*

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి.వలీపాష హెచ్చరించారు. తెలుగుజాతి కి దేశంలో వన్నెతెచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని,ఆ మహానుభావుడి గురించి అవాకులు,చవాకులు మాట్లాడితే రాజగోపాల్ రెడ్డి రాజకీయ జీవితాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు భూస్థాపితం చేస్తారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అభిమానుల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన విషయాన్ని రాజగోపాల్ రెడ్డి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు.రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆగం చేసేవిధంగా రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలున్నాయని ,రాష్ట్రం విడిపోయినంత మాత్రాన ఎన్టీఆర్ అభిమానుల నుంచి ఆయనను వేరు చేయలేరన్న విషయాన్ని రాజగోపాల్ రెడ్డి వంటి నేతలు తెలుసుకోవాలని అన్నారు.ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా చేసిన విషపూరిత వ్యాఖ్యలకు తక్షణమే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ,లేకపోతే రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులను,అభిమానులను ఏకం చేసి రాజగోపాల్ రెడ్డి ని తెలంగాణ లో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం ఉపాధ్యాక్షులు కట్టం ఎర్రప్ప,సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం తధితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న వెల్ బేబీ షో



*ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా కమ్యూనిటీ హాల్ 24 ఓల్డ్ కాలనీ నందు ఎంవిటిసి, ఏరియా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో సింగరేణి దినోత్సవంలో భాగంగా బుధవారం నిర్వహించిన వెల్ బేబీ షో చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు వీసం రమ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. సింగరేణి దినోత్సవంలో భాగంగా వెల్ బేబీ షో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ వెల్ బేబీ షోలో విజేతలైన చిన్నారులకు సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని 23వ తేదీన బ్లాక్ డైమండ్ స్టేడియం జెకె కాలనీలో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతును అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జివి మోహన్ రావు, డా. శారద, ఎంవిటిసి మేనేజర్ మహేష్, సీనియర్ పిఓలు సాయి స్వరూప్, అజయ్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సేవా సెక్రెటరీ సులక్షణ, సేవా సభ్యులు, ట్రైనర్స్ పాల్గొన్నారు.

# మహిళలకు క్రీడా పోటీలు



*ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:*

సింగరేణి దినోత్సవంలో భాగంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మహిళా ఉద్యోగులకు సేవా సభ్యులు, శిక్షకులు, సింగరేణి కుటుంబ సభ్యులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా హాజరై వారిలోని క్రీడా ప్రతిభను కనబర్చారు. ఈ క్రీడలలో పాల్గొని విజయం సాధించిన విజేతలకు డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో జియం చేతుల మీదగా బహుమతులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సేవా సమితి కోఆర్డినేటర్ బికె. సాంబయ్య, సేవా సెక్రటరీ సులక్షణ, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

# కొంపటి సురేష్ దశదిన కర్మకు హాజరైన కోరం సురేంధర్

**★ సురేష్ కుటుంబానికి, కొర్ర అరవింద్ కి ఆర్థిక సాయం చేసిన కోరం సురేందర్**

**★ వంతెన నిర్మాణ స్థలం, రోడ్లను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్**

*టేకులపల్లి, డిసెంబర్18, ప్రజాజ్యోతి :*

టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గ్రామంలో కొంపటి సురేష్ దశదిన కర్మ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేంధర్ హాజరై సురేష్ చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 30 వేల రూపాయలను ఆర్థికసహాయం అందించారు. అనంతరం కుప్పరాయి పంచాయతీ రాజారామ్ తండాకి చెందిన కొర్ర అరవింద్ అనే వ్యక్తికి ప్రమాదవశాత్తు కాలుకు గాయం ఏర్పడడంతో అతని నివాసానికి వెళ్లి బాధితుని పరామర్శించి 3000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామంలో తెల్లవారు చెరువు, ముర్రేడు వాగు వంతెన స్థలం, రోడ్లను పరిశీలించి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే రోడ్డు వంతెన మంజూరుకు హామీ ఇవ్వడం జరిగింది. వారి స్పందనకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్,ఏఎంసి డైరెక్టర్ సమ్మక్క, సర్దార్, రవి, నాగేశ్వరరావు, బొడ్డు అశోక్, భద్రం, రవీందర్, కళ్యాణ్, నగేష్ రమష్, కాంతు తదితరులు పాల్గొన్నారు.



## మత్తుకు బానిసైతే బతుకు ఛిద్రమే....

### యాంటీ డ్రగ్స్ స్పెషల్ డ్రైవ్ లో ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి...



దమ్మపేట,డిసెంబర్18(ప్రజాజ్యోతి );

దమ్మపేట పోలీస్ ఎస్ఐ బి. సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో యాంటీ డ్రగ్స్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు.ఈ క్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎస్ఐ మత్తు పదార్థాల సేవనం వలన కలిగే దుష్పలితాలను సూచించారు.ఆధునిక సమాజంలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై మొగ్గ దశలోనే జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ,మత్తు పదార్థాలను ఎవరైనా సేవించిన,సరఫరా చేసిన పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల విద్యార్థుల ప్రతిభ



ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:

సియం కప్ లో భాగంగా బుధవారం స్థానిక జెకె కాలనీ సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఇల్లందు మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన 5గురు విద్యార్థులు ఈ నెలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్, పీడీ నజీముద్దీన్ లు తెలిపారు. ఎస్. కె. సల్మాన్, వీరేంద్ర, ఆకాష్, శైలేందర్ లు గోల్డ్ మెడల్, ష్కరణ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు పేర్కొన్నారు.

## డి డి కి సమ్మె వినతి పత్రం అందజేత

### ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం



టేకులపల్లి,డిసెంబర్18, ప్రజాజ్యోతి:

ఐటీడీఏ భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ కి బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20వ నుంచి 48 గంటల నిరవధిక సమ్మెను విజయవంతం చేయగలరని జి .రవి కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం తరపున డిడి కి సమ్మె నోటీసును అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, శేఖర్, జనార్ధన్, శ్రీను, సునీత తదితరులు పాల్గొన్నారు.

## జీవశాస్త్రం టాలెంట్ టెస్ట్ లో విద్యార్థిని ప్రతిభ



టేకులపల్లి, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి జీవశాస్త్రం టాలెంట్ టెస్ట్ బుధవారం కొత్తగూడెం ఆనందగని పాఠశాలలో నిర్వహించిన జీవశాస్త్రం టాలెంట్ టెస్ట్ లో టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని నెల్లూరి గీత జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. గీత, రైట్ టీచర్ పద్మావతి లను హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

# ఒలింపియాడ్ లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

బూర్గంపహాడ్,డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):



రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థులలో మాథ్స్, సైన్స్ కు సంబంధించి ప్రతిభను వెలికి తీసేందుకు ఎస్ఆర్ఎఫ్ ఒలింపియాడ్ వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మ్యాథ్స్ సైన్సు ఒలింపియాడ్ పరీక్షలో బ్రిలియంట్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రెండవ రౌండ్ కు ఎంపికైనట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ తెలియజేశారు. గత నెల 12న నిర్వహించిన మాథ్స్ మరియు సైన్సు ఒలింపియాడ్ మొదటి రౌండ్ పరీక్షలో తమ విద్యార్థులు పాల్గొని పరీక్ష రాసినట్లు తెలిపారు. మంగళవారం వెలువరించిన ఫలితాల్లో రెండవ రౌండ్ అయినటువంటి మాథ్స్ మరియు సైన్సు పరీక్షకు తమ విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్:బిఎన్ఆర్,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలను సాధించాలని కోరారు.

# గ్రామపంచాయతీ జనరల్ బాడీ కరపత్రాల ఆవిష్కరణ

టేకులపల్లి,డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:



తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి మండల నిర్మాణ జనరల్ బాడీని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మూడు బిచ్చు,ఈసం మహేష్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టియు) టేకులపల్లి మండల నిర్మాణ జనరల్ బాడీని ఈనెల 22వ తారీఖున ఆదివారం రోజున టేకులపల్లిలో నిర్వహిస్తున్నామని ఈ జనరల్ బాడీకి గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయాలని వారు కోరారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఈరోజు విస్మరించిందని వారు ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే అంతా వరకు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం ఆందోళన బాట చేపట్టకా ముందే వారి సమస్యలను పరిష్కరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు అన్నారు . ఈకార్యక్రమంలో జంపన్న,బాబు,లక్ష్మయ్య, ఎర్రయ్య, జనక ప్రసాద్,తరియా, మాడే వెంకటేశ్వర్లు, నరేందర్ రాజు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చంద్రుగొండ,డిసెంబర్18( ప్రజా జ్యోతి ):



చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెంలో గల మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ సంధ్యారాణి, గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావులు లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి మండల కాంగ్రెస్ నాయకులు అఖిలపక్ష నాయకులు తీసుకువెళ్లడంతో అందించిన ఎమ్మెల్యే గారి ఆదినారాయణ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు కృషి చేశారు. బుధవారం తాసిల్దార్ సంధ్యారాణి, గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావులు లాంచనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ దళారులకు ధాన్యాన్ని అమ్ముకొని నష్టపోవద్దని రైతులకు తెలిపారు. ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకుని తీసుకురావాలని, తేమశాతం లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిఓ ,సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ,వివిధ పార్టీల నాయకులు నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యనాయక్, దారం గోవింద్ రెడ్డి, తుమ్మలపల్లి సురేష్, కొనగండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు , వారాధి సత్యనారాయణ, విజయలక్ష్మి ,కిరణ్ రెడ్డి ,చాపలమడుగు రాములు, గుంపెన సొసైటీ సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ హక్కుల సాధన కొరకు పోరాటలే శరణ్యం

### :టి పి టి ఎఫ్ ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు,యం రామాచారి

ఆళ్ళపల్లి. డిసెంబర్18. ప్రజాజ్యోతి



ఆళ్ళపల్లి టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. తదానంతరం జరిగిన మండల కమిటి సమావేశములో. టి పి టి ఎఫ్.మండల అధ్యక్షులు బానోత్ భోజ్య అధ్యక్షతన జరిగిన సమావేశం లో టి పి టి ఎఫ్ ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు,యం.రామాచారి, టిపిటి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు మాట్లాడుతూ వెట్టి చాకిరి ని వ్యతిరేకిద్దాం! సమగ్ర శిక్ష ఉద్యోగుల,ఉపాధ్యాయుల న్యాయమైన పోరాటాన్ని సమర్థిద్దాం!కెజిబివి యుఆర్ఎస్ సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై డిశంబర్ 10నుండి చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇద్దాం !సమస్యల పరిష్కారం అయ్యే వరకు వారి వెంట నిలుద్దాం!విద్యారంగం లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న,కెజిబివి,యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్య లు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యోగు లు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు,కార్మికులు,అన్ని వర్గాల ప్రజాస్వామిక వాదులం తా వారికి మద్దతుగా నిలువాలని పిలుపు నిచ్చారు.కాంట్రాక్ట్ వ్యవస్థ ను రద్దు చేసిబోధన సిబ్బంది ని రెగ్యులర్ ఉపాధ్యాయులు గాబోధనేతర సిబ్బంది ని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి. ఉద్యోగభద్రత కల్పించాలి. కాంట్రాక్ట్ వ్యవస్థ ను రద్దు చేసే వరకు కనీస మూలవేతనం చెల్లించాలి.సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యా శాఖ లో విలీనం చేయాలి.అందరి ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డు లు జారీ చేయాలి. సమగ్ర శిక్ష మరియు కె జి బివి లలో పని చేస్తున్న ఉద్యోగుల, ఉపాధ్యాయ మరియు సిబ్బంది రెన్యువల్ పద్ధతి ని తొలగించాలి.గురుకుల ఉపాధ్యాయినులతో సమా నం గా 27రోజు లు సాధారణ సెలవు లు, పిల్లలసంరక్షణా సెలవులు,హిస్టరెక్ట మీ సెలవు లు కల్పించాలి. ఈ కార్యక్రమం లో, భిక్షమయ్య, లాలయ్య,కె.రామయ్య,లక్ష్మి నారాయణ,రామకృష్ణ, శ్రీను వాస్,కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్ పై నిఘా ఎక్కడ..?

**సైలెన్సర్ శబ్దాలతో హంగామా**

**భయాందోళనకు గురవుతున్న ప్రజలు**

**పట్టణంలో పోలీసుల పర్యవేక్షణ పూర్తిగా కరువు**

*లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి ):*



కొత్తగూడెం లో మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ వాహనదారులతో పాటు నడుచుకుంటూ వెళుతున్నవారిని అదలెత్తిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారు. మైనర్ల అతివేగంగా డ్రైవ్ చేస్తుండటంతో పాటు సైలెన్సర్లు రేస్ చేస్తు వేగంగా వెళుతున్నారు. దీంతో ఫ్యామిలీతో చిన్నపిల్లలని బైకు ల పై ప్రయాణిస్తున్న వారు, నడుచుకుంటూ వెళుతున్న వారు భయాందోళనకు గురవుతున్నారు. ఈ మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ వలన ప్రమాదాలు జరిగే అవకాశలు ఉన్నాయని వాహనాదురులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అతివేగంతో డ్రైవింగ్ చేస్తున్నవారిపై ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించిన ట్రాఫిక్ పోలీసులుకొన్నిరోజులుగా వీరిపైదృష్టి సారించక పోవడంతో మళ్ళీ వేగంగా వెళ్తూ చెలరేగిపోతున్నారని వాహనదారులు చెబుతున్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన

**–ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర**

*ఆళ్ళపల్లి. డిసెంబర్18. ప్రజాజ్యోతి*

ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పీహెచ్సీ ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర తెలిపారు. భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగానిర్మూలించడానికిభారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్ లో భాగంగా ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంఘమిత్ర ఆధ్వర్యంలో కాచనపల్లి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోనిగల అనంతోగు గ్రామాల ప్రజలకు, గిరిజన ఆశ్రమ బాలికల వసతి గృహంలో పిల్లలకు క్షయ వ్యాధి పై అవగాహన, అనుమానితుల గుర్తింపు, శాంపిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని, అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని తెలిపారు. క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. లేనిచో క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ వ్యాధి లక్షణాలు అయినా 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తేమడలో రక్తంపడటం, మెడచుట్టూ, సంకలో, గజ్జల్లో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారు వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ.1000లు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. టీబి అనుమానితుల నుంచి 10 తెమడ నమూనాలను సేకరించి ట్రూ నాబుకి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ శంకర్, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెచ్ విసులోచన, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల విద్యాభివృద్ధికి పునాది ఉద్దీపకాలు

**–ఐటీడీఏ పీవో రాహుల్**

*భద్రాచలం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి ):*

గిరిజన పిల్లల చదువు అభివృద్ధి చెందాలంటే విద్యకు పునాది ఉద్దీపకం వర్క్ బుక్ అని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం రాత్రి ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులు, ఏటీడీవోలు, హెచ్ఎం, ఎస్సీఆర్పీలతో ఉద్దీపకం వర్క్ బుక్స్ గిరిజన విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరు, పదవతరగతి ఫలితాలపై తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థుల చదువు పటిష్టంగా ఉండాలంటే 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలపై సరఫరా చేసిన ఉద్దీపకం వర్క్ బ్బుక్ సంబంధించిన అంశాలు ఓనమాల్లో వెనకబడ్డ పిల్లలపై శ్రద్ధచూపి వర్క్ బుక్ కంప్లీట్ అయ్యేంతవరకు పిల్లలకు నేర్పిస్తూనే ఉండాలని, పాఠశాలలో నేర్చుకున్నది ఇంటి వద్ద రాసుకున్న హోంవర్క్ ను ఉపాధ్యాయులు తప్పనిసరిగా చూడాలని, పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపయిన్ నిర్వహించి పిల్లలకు విద్యపట్ల మక్కువ కలిగేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఆదివారం మినహాయించి ఇతర సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. జీపీఎస్ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ అమలు తీరు పిల్లల బోధన పద్ధతి రిపోర్ట్ తయారుచేసి పంపించాలన్నారు. పదవతరగతి పిల్లల వందరోజుల యాక్షన్ ప్లాన్ పటిష్టంగా నిర్వహించాలని, స్పెషలాఫీసర్లు, హెచ్ఎంలు, బీసీడీ గ్రూప్ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ తప్పనిసరిగా అమలుచేయాలని, పాఠశాల నుండైనా ఫిర్యాదులు వస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీవో డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఈఈ తానాజీ, స్పెషలాఫీసర్లు, ఏసీఎంవో రమణయ్య, రాములు, ఏటీడీవోలు జహీరుద్దీన్, సత్యవతి, చంద్రమోహన్, జీసీడీవో అలివేలు, మంగతాయారు, పాఠశాలల హెచ్ఎంలు, ఎస్సీఆర్పీలు పాల్గొన్నారు.





## అంబేద్కర్ పార్కును సందర్శించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు



*కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి ):*

కొత్తగూడెం ఏరియా రామవరంలోని అంబేద్కర్ పార్క్ ను జనరల్ మేనేజర్ షాలేం రాజు సందర్శింరచారు. పార్కులోని సమస్యలు స్థానికులను అడిగి తెలుసుకున్న వారికి స్థానిక నాయకులు వాకింగ్ ట్రాక్ తదితర సమస్యలను జీఎం దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన జీఎం గారు సంబంధిత ఏజీఎం (సివిల్ ) రామకృష్ణకి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సింగరేణి కంపెనీ కార్మిక ప్రాంతాలలో పార్కులను ఎంతో సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సింగరేణి కార్మికులు వారి కుటుంబాలు సంతోషంతో సేద తీరడానికి పార్కులను ఎంతో ఖర్చుతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, రామవరం అంబేద్కర్ పార్కులో కూడా గతంలో చేపట్టడం జరిగిందని, అన్ని పార్కులను ఆహ్లాదకరమైన అంగులతో ఏర్పాటు చేస్తున్నామని దానిలో భాగంగానే రామవరం చమన్ బస్తి అంబేద్కర్ పార్క్ ను కూడా సుందరికరణ చేస్తామని తెలిపారు. టాయిలెట్లు వాకింగ్ ట్రాక్ ను పార్కులోని సమస్యలన్నీటిని పూర్తి చేసి సందర్శకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు స్థానిక నాయకులు కనకరాజ్, తోగరు రాజశేఖర్, షేక్ షరీఫ్, దిలీప్, రేవంత్ , తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల కి పయనమైన అయ్యప్పలు



*ఆళ్ళపల్లి. డిసెంబర్18ప్రజాజ్యోతి*

మండల కేంద్రంలోని రామాలయం సన్నిధిలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాముల మహా పడిపూజ మహోత్సవం తెల్లవారుజామున బుధవారం అయ్యప్ప స్వాములు 41 రోజులు, అయ్యప్ప దీక్షలు పూర్తి చేసుకుని స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమల కి పయనమయ్యారు. తదనంతరం స్వాములకు ప్రత్యేక పూజలుతో ఇరుముల్లు కట్టారు. స్వాములంతా శరణు ఘోష చెప్పుకుంటూ నగర సంకీర్తన చేస్తూ గ్రామ పురవీధుల్లో వాయిద్యాల నడుమ శరణు ఘోషతో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సదానంద చారి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి బౌంటి లెవల్ క్రికెట్ టోర్నమెంట్



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి )*

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బౌంటి లెవల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ముగింపు క్రీడల్లో భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ పాల్గొని క్రీడల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దేహధారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, క్రీడల నిర్వాహకులు ఏజెన్సీలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులతో పాటు పట్టణ ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కేసుల్లో ఇరికించాలని చూస్తున్నారు

## జిల్లా బి. ఆర్. ఎస్ అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు



*జూలూరుపాడు, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)*

మండల కేంద్రంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అక్రమంగా కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నం చేస్తుందని కక్షపూరిత చర్యలు చేపట్టటం తగదన్నారు అయితే కేటీఆర్ పై పెట్టిన ఎలాంటి కేసులనైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాడని ఆయన తెలియజేస్తున్నారు.

# ఐటీసీలో ఉద్యోగాల దరఖాస్తులకు ఆహ్వానం



*బూర్గంపహాడ్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):*

ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు ఐఐటీసీలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కృష్ణసాగర్ లో గల ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మచారి ఒక ప్రకటనలో తెలిపారు. తార్నాక లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో ఐటిఐ పూర్తి చేసిన ఎలక్ట్రిషన్, పిట్టర్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, కెమికల్ ల్యాబ్ అసిస్టెంట్, ఏసీ మెకానిక్, మోటార్ వెహికల్, డ్రాఫ్స్ మెన్ సివిల్ పాస్ అయిన విద్యార్థులు కృష్ణ సాగర్ ఐటిఐ వద్ద సంప్రదించాలని,ఇతర వివరములకు ఫోన్ నెంబర్ 8919961618 ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

# బొంతు రత్తయ్య దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లు



*ములకలపల్లి, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:*

మండల పరిధిలోని నల్లివారిగూడెం గ్రామంలో బుధవరం జరిగిన బొంతు రత్తయ్య దశదినకర్మలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు లు వేరువేరుగా పాల్గొని రత్తయ్య చిత్రపటానికిపూలువేసినివాళులర్పించారు.ఈసందర్భంగాకుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు . ఈ కార్యక్రమంలో వారి వెంట తెల్లే చెన్నయ్య, తన్నీరు చిన్న పుల్లయ్య, గారు, కరటూరి కృష్ణ గారు, నాగయ్య, నందమూరి సురేష్, లోకేష్, బైటి రాజేష్, సాంబశివరావు,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, బాజీ బాబు,చెన్న కేశవులు, నందు,రాజా,గోపి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలు మహిళలు కుట్టుమిషన్ల కోసం దరఖాస్తుకు ఆహ్వానం




*భద్రాచలం టౌన్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి )*

మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పొందడానికి గాను జిల్లాలోని మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు డిసెంబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె అలీమ్ అన్నారు.భద్రాచలం పట్టణం లొ బుధవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ యొక్క పథకానికి దరఖాస్తు చేసుకునేవారు 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలు వరకు అర్హులు అని ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు కనీస విద్యార్హత ఐదవ తరగతి కలిగి ఉండాలి అని, తెల్ల రేషన్ కార్డు లేని వారు గ్రామీణ ప్రాంతాల వారైతే 150.000 లోపు, పట్టణ ప్రాంతాల వారైతే రెండు లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి దరఖాస్తు చేసి తీసుకోవాలని అని అన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన కుట్టు శిక్షణ సంస్థలు లేదా తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలియజేశారు. అర్హత కలిగిన మహిళలందరూ తమ పాస్ పోర్ట్ సైజు ఫోటోతో డిసెంబర్ 31 లోపు tgobmms.cgg.qov.in వెబ్సైట్ నందు వివరాలను నెట్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఆన్లైన్ చేసుకున్న తర్వాత దాని కాపీని డౌన్లోడ్ చేసుకుని సంబంధిత ధ్రువీకరణ పత్రాలను జత చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలి అని తెలిపారు, ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం. సిక్కులు. బౌద్ధులు .జైనులు. పార్సీలు .సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ పథకంలొ పేద మైనారిటీ మహిళలకు, విడాకులు పొందిన, వితంతువులు ఒంటరి మహిళలు అనాధలకు తొలి ప్రాధాన్యత కల్పించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గౌరవ అధ్యక్షులు ఉస్మాన్.పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాసిం పాషా.జాయింట్ సెక్రెటరీ సైరుద్దీన్. యాకుబ్ పాషా. సాల్మన్.సతీష్ రెడ్డి.యండి.బాబాజీ పాల్గొన్నారు

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ



*భద్రాచలం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని మాజీ ఎమ్మెల్సీ, వ్యవసాయ కమీషన్ సభ్యులు, ఆలిండియా బంజారా సేవాసంఘం అధ్యక్షులు సభావత్ రాములునాయక్ బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు. అభయాంజనేయస్వామి ఆలయాలను దర్శించి పూజలు చేశారు. ఆలయ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆలిండియా బంజారా సేవాసంఘం నిర్మాణ దిశగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో రాజ్యాధికారం కోసం పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్నాయక్, శంకర్ నాయక్, దారావత్ రామ్మూర్తి, కిషన్ నాయక్ ,రమేష్నాయక్ ,సాయినాయక్ ,నాగేశ్వరరావు నాయక్, అచ్చునాయక్, పృధ్వీనాయక్ లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూత

## హర్షం వ్యక్తం చేసిన దివ్యాంగులు



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి )*

భద్రాచలం పట్టణంలోని దివ్యాంగులైన తెల్లప్రగడ శేష కుమారి, నల్లభోతుల రాణిలకు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం ఎలక్ట్రికల్ వెహికల్స్ పంపిణీ చేయగా అవి పంపిణీ చేసిన రెండు నెలలకే బ్యాటరీస్ కాలిపోవడంతో వారి ఆర్థిక స్తోమత బాగా లేనందువలన కొత్త బ్యాటరీలు కొనలేక వాహనాలు మూలనబడ్డాయి. దీంతో బయటకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సమాచారం గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ సోషల్ మీడియా సమాచారం వాట్సాప్ గ్రూపులో తెలపగానే గ్రూప్ సభ్యులు స్పందించిన 15000/– రూపాయలు ఆర్థిక సహాయం చేసి దాతృత్వం చాటుకున్నారు. గ్రూప్ సభ్యులు అందించిన నగదు తో కొత్త బ్యాటరీస్ కొన్ని బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కొత్త బ్యాటరీలను చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కంభంపాటి సురేష్, ప్రముఖ వ్యాపారవేత్త యశోద నగేష్ చేతుల మీదుగా తెల్లప్రగడ శేష కుమారి, నల్లభోతుల రాణి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చేగొండి శ్రీనివాసరావు, యశోద పరివర్తన వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ వాల్మీకి, కోకిరాల రవి, మీసాల గోపి, సమాచారం గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్) తదితరుల పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



*భద్రాచలం, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్య కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# చిన్నారి కుటుంబానికి నియోజకవర్గ యువనాయకుల పరామర్శ....

*దమ్మ పేట, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి )*

ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన మండల పరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్ సోదరుడు చెన్నారావు కుమార్తె చిన్నారి అన్విత దశదిన కర్మలలో అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుంపుల రవితేజ, నాయకులు కారం సుధీర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్విత చిత్రపటానికి ,పుష్పాంజలి ఘటించిన నాయకులు చిన్నారి కుటుంబం పట్ల తీవ్ర సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు చవ్వా ప్రశాంత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు

**టేకులపల్లి, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:**



మండలంలోని పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. దేవునికి మహిమకలుగును గాక ఆమెన్.. టేకులపల్లి మండల కేంద్రంలో హై స్కూల్ ఎదురుగా గ్రౌండ్ లో జరిగిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో మండలంలోని అన్ని పంచాయతీల నుండి పాస్టర్లు, సిస్టర్లు. వారి ప్రాంతాల నుండి క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా niముఖ్య అతిథులుగా రేవ కె .విజయ్ కుమార్ రేవ జన్ను ఇర్మియ పాల్గొని ప్రసంగిస్తూ సర్వ మానవళి. రక్షణ కొరకు ఏసుక్రీస్తు ప్రభులవారు నరుడుగా ఈ భూమి మీదికి వచ్చారని. యేసు యందు నమ్మిక ఉంచితే సంతోషం. సమాధానం. ప్రేమ కలిగి ఉంటారని వారు గుర్తు చేశారు. ప్రపంచంలో ఉన్న ప్రజలు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని వారు అన్నారు. అనంతరం మండల ఫెలోషిప్ కేకు కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బి జాన్ రాజ్ ప్రెసిడెంట్. పాస్టర్ జి రాజు రామ్ చందర్ వైస్ ప్రెసిడెంట్. పాస్టర్ టి బోయాజ్ సెక్రెటరీ. పాస్టర్ పి అబ్రహం జాయింట్ సెక్రెటరీ. పాస్టర్ హానోకు కోశాధికారి. పాస్టర్ బి దేవ రాజ్ కార్యవర్గ సభ్యులు. సిస్టర్ సంధ్యా రాణి కార్యవర్గ సభ్యురాలు. సీనియర్లు పాస్టర్స్ దావీదు. యోసేపు. పేతురు. మార్కు. యోహాను. సుమంత్. ఆంధ్రయ. దేవదాస్ స్టీఫెన్. నరేష్. పౌలు. మోసే. దానియేలు. అబ్రహం. కమలాకర్. రాజ్ కుమార్. శ్యాం బాబు. తారాబాయి. ప్రేమ రాజు, సీమోను, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ పోటీలను ప్రారంభించిన
# టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి**



కొత్తగూడెం ప్రాంతాల క్రీడాకారులను వెలికితీయడానికి రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం కొత్తగూడెం డిగ్రీ కళాశాలలో ఆవరణలో జరుగుతున్న కబడ్డీ పోటీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగందర్ రెడ్డి, సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహించడానికి ఆ శాఖకు రూ.364 కోట్ల నిధులు కేటాయించారని, జిల్లాలో క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటెందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఈ కార్యక్రమములో జయప్రకాష్, బొబ్బాల వెంకట్ యాదవ్, జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గార్లలో జరుగు ఏఐకేఎంఎస్
# రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయండి

**టేకులపల్లి, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:**



అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 20,21వ తేదీలలో మహబూబాద్ జిల్లా గార్ల మండలకేంద్రంలో నిర్వహిస్తున్నందున ఈ క్లాసులను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హర్జ్య పిలుపు నిచ్చారు. ఈ క్లాసులకు ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి అధ్యక్షతన వ్యవసాయరంగలోని సమస్యల అంశాలను అఖిలభారత రైతు.. కూలీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు. ఐక్యరైతాంగ ఉద్యమాల ఆవశ్యకత అనే అంశాన్ని సిపిఐ(ఎం ఎల్) ఎండి రాష్ట్ర నాయకులు కే. గోవర్ధన్. రైతాంగ ఉద్యమ స్థితి – కర్తవ్యాలు అనే అంశాన్ని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య. కౌలు రైతులు– వ్యవసాయ కూలీల స్థితి గతులు అనే అంశాలను ఏఐకేఎంఎస్ ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణలు బోధిస్తారు. ఈ క్లాసులని టిపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ ప్రారంభిస్తారని ఆయన వివరించారు. టేకులపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భూక్య నర్సింగ్ అధ్యక్షతన హర్జ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేస్తామని, రైతు సమస్య లను పరిష్కరిస్తామని అనేక హామీ లను ఎన్నికల సందర్భంగా ఇచ్చారని సంవత్సరకాలం పూర్తయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించ లేదని విమర్శించారు. 2 లక్షల రుణమాఫీ ఇంకా చాలా మంది రైతులకు కాలేదని, 15వేల రూపాయలు ఎకరాకు రైతుబంధు ఇస్తామని కౌలు రైతులకు పోడు రైతులకు రైతు భరోసా కల్పిస్తా మని హామీ ఇచ్చారని, తడిసిన ధాన్యంతో సహా గిట్టుబాటు ధరలతో ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం రైతాంగ సమస్యలేవీ పరిష్కరించకపోగా గత కేసిఆర్ ప్రభుత్వ బాటలోనే రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు లక్షలాది కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తుందని గిట్టుబాటు ధరలనుకల్పించమని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, విద్యుత్ప్రైవేటీకరణ బిల్లును ఉపసంహరించుకోవాలని రైతు వ్యతిరేక మూడు చట్టాలను విరమించుకోవాలని, 2021లో చేసిన ఉద్యమ సందర్భంలో హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం నేడు దానిని విస్మరించిందన్నారు. గత హామీలను అమలు కోసం రైతాంగం చలో ఢిల్లీ బాట పట్టిందని రైతాంగ ఉద్యమంపై మోడీ కార్పొరేట్ సర్కార్ ఉక్కు పాదాన్ని మోపుతోందని ఈ అత్యంత దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు భూక్య నర్సింగ్, కిర్యా, బిక్యా, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సందర్శించిన డీఈవో



**చంద్రుగొండ, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

చంద్రుగొండ కేజీబీవీని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎంఈఓ ఎం సత్యనారాయణ ను ఆదేశించారు. పై అధికారుల సూచనల మేరకు కేజీబీవీ లలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం అయ్యన్నపాలెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులు పరిశీలించారు.

## పోగొట్టుకున్న ఫోన్ రికవరీ

**టేకులపల్లి, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:**




బోడు పోలీసు స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సాయంతో కనుగొని బుధవారం బాధితుడికి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బర్లగూడెం గ్రామానికి చెందిన పెనక శాంతారావు ఈ నెల 12వ తేదిన మొబైల్‌ను పోగొట్టుకున్నాడు. సిఈ ఐ ఆ ర్ వ్యాప్ టెక్నాలజీ ఆధారంగా సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేశారు.. ఈ సందర్భంగా బోడు ఎస్సై పి. శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా.. చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరుచాలని సూచించారు.

## హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేసిన పోలీసులు



**ఇల్లందు, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:**

ఇల్లందు పట్టణంలోకి భారీ వాహనాలు ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అనుమతి లేదని తెలిపే హెచ్చరికల బోర్డులను బుధవారం ఇల్లందు పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ ఏరియా, జగదాంబ సెంటర్, గోవింద్ సెంటర్, కారేపల్లి ఎక్స్ రోడ్డులలో ఈ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భారీ వాహనాలు బొగ్గు టిపర్లు బొగ్గు లోడ్ ద్వారా వచ్చేవన్నీ కరెంట్ ఆఫీస్ మీదుగా లలితాపురం, ఓసి క్రాస్ రోడ్, డి–బ్లాక్ ద్వారా సీహెచ్పి చేరుకొని బొగ్గు అన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు టిప్పర్లు పట్టణంలోకి రావడానికి ఎల్లవేళలా అనుమతి లేదని, టిప్పర్ యజమానులు, బొగ్గు ట్రిప్పర్లు నడిపే డ్రైవర్లు సహకరించాలని కోరారు.